# ప్రజాపాలన

సెప్టెంబర్ 26- 2018
బుధవారం
పేజీలు:8

## హైదరాబాద్ ప్లస్

హైదరాబాద్,రంగారెడ్డి,నల్లగొండ,మహబూబ్‌నగర్,ఖమ్మం,ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,మెదక్,వరంగల్, పెద్దపల్లి


# నేటి నుండి ఈవీఎంల తనిఖీలు

హైదరాబాద్ జిల్లా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల తొలిదశ తనిఖీలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. చాదర్‌ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించే ఈవీఎంల తనిఖీ ఏర్పాట్లను హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఎం.దానకిషోర్ నేడు సాయంత్రం పరిశీలించారు. హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల నిర్వహణకై 3,826 పోలింగ్ కేంద్రాలు ఉండగా 6,120 బ్యాలెట్ యూనిట్లు (బి.యు), 4,780 కంట్రోల్ యూనిట్లు (సి.యు)లు, 5,170 వివిప్యాట్‌ల తనిఖీలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్నట్లు దానకిషోర్ తెలియజేశారు. ప్రతిరోజు కనీసం 700 ఈవీఎంల తనిఖీ చేసే అవకాశం ఉందని, ఇది 20రోజులకు పైగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈవీఎంల





తనిఖీలను సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా చేయనున్నట్టు చెప్పారు. ఈ ప్రక్రియకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు హాజరయ్యే సిబ్బంది, అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు జారీచేయనున్నట్టు తెలిపారు. విక్టరీ ప్లేగ్రౌండ్ ఇండోర్ స్టేడియంలో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ అద్వైత్‌కుమార్ సింగ్, సందీప్‌జా, జాయింట్ కమిషనర్ పంకజ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదపు 'గుంత' ప్రయాణంపై 'చింత'

- మూలస్థంభం వద్ద రోడ్డుపై భారీ గుంత
- ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన గుంతలు
- మరమ్మతులు చేయాలని ప్రజల వేడుకోలు







ప్రజా పాలన న్యూస్ ప్రత్యేకం:కేసముద్రం, ప్రజాపాలన: కేసముద్రం నుండి నెల్లికుదురు, తొర్రూర్ కు వెళ్ళే ప్రధాన రహదారి పై పడిన గుంతలు ప్రయాణీకులకు ఇబ్బందిగా మారాయి. ఈ క్రమంలోనే మహమూద్ పట్నం గ్రామం దాటిన తర్వాత రోడ్డుపై పడిన గుంతలు, అదేవిధంగా మూలస్థంబం వద్ద ఏర్పడ్డ భారీ గుంత ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గం గతంలో సింగిల్ రోడ్డుగా ఉన్నప్పుడు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, డబుల్ రోడ్డును మంజూరు చేయగా అది వేసిన కొన్నిరోజులకే గుంతలు పడటం మొదలయ్యాయి. ఆతర్వాత తాత్కాలిక మరమ్మత్తులు చేసినా లాభం లేకుండా పోయింది. ఈ రహదారిపై వెళ్ళే భారీ వాహనాలు పరిమితికి మించిన బరువుతో వెళ్ళడం వల్లనే భారీగా గుంతలు ఏర్పడి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలు ఆరోపణ చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గుంతలను పూడ్చడానికి చర్యలు చేపట్టాలని నిత్యం ఈ మార్గంలో వెళ్ళే ప్రయాణీకులు కోరుకుంటున్నారు.

## 9 నుంచి 17వ తేదీ వరకు

# బతుకమ్మ ఉత్సవాలు



హైదరాబాద్: బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి సమీక్ష సమావేశం నిర్వహించారు. దుకాణాలు, సంస్థల్లో బతుకమ్మలు ఏర్పాటు చేసేలా కార్మిక శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్టోబర్ 9 నుంచి 17వ తేదీ వరకు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అక్టోబర్ 17న సద్దుల బతుకమ్మ ఉంటుందని వెల్లడించారు. గత ఏడాది కంటే ఘనంగా ఉండేలా అన్ని శాఖలు ఏర్పాట్లు చేయాలి. ట్యాంక్‌బండ్, పీపుల్స్‌ప్లాజాలో పండుగ వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేయాలి. బతుకమ్మ పండుగ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసేలా చర్యలు తీసుకోవాలి. పండుగను విశ్వవ్యాప్తం చేయడానికి కమిటీ సూచనలు అందించాలని కోరారు.ఢిల్లీ, ముంబయిలో హోర్డింగ్‌ల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్ కమార్ తెలిపారు. పండుగ ప్రాచుర్యం తీసుకురావడానికి విదేశీ వ్యవహారాల శాఖ సహకారం తీసుకుంటామని వెల్లడిచారు. పండుగను విశ్వవ్యాప్తం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం తెలిపారు. విమానాలు, శతాబ్ది రైళ్లలో మహిళలకు బుక్‌లెట్స్ పంచుతున్నామని పేర్కొన్నారు. అమెరికా, కెనడా, లండన్, దుబాయ్‌లో తెలంగాణ ప్రవాసుల సహకారంతో పండుగ నిర్వహిస్తామన్నారు. పారిశ్రామికవర్గాల సహకారంతో 100 ఫ్లోటింగ్ బతుకమ్మలు ఏర్పాటు చేస్తామన్నారు.

## ఆటల్లో ముందంజ

కూసుమంచి ప్రజా పాలన: ఖమ్మం జిల్లా,కుసుమంచి మండలం,తురకగూడెం గ్రామానికి చెందిన మేకల విజయ(25) కబడ్డీ పోటీలో గోల్డ్ మెడల్ సాదించించి,జిల్లాకే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చి వన్నె తెచ్చింది......నేపాల్ లో నిర్వహించిన కబడ్డీ అంతర్జాతీయ పోటీల మహిళ విభాగంలో మొదటి బహుమతిని చేజిక్కించుకొని గోల్డెమెడల్ ను కైవసం చేసుకుంది......మేకల విజయ గారు ..,ప్రగతి విద్యాలయం కూసుమంచి నందు 1వ నుండి 10 వ తరగతి వరకు విద్యనభ్యసించియున్నారు...ఆమె పాఠశాల స్థాయిలో మనేజ్మెంట్ %డ% ప్రిన్సిపాల్ వై. వెంకటరెడ్డి %హీూ, ూాదీ%. గారి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి ప్రతిభ కనబరిచారు...ఆమె విజయంలో ప్రగతి పాఠశాల ప్రోత్సాహం ఎంతో ఉంది...ఇలాంటి మరెన్నో అద్భుతమైన విజయాలు సాధించాలి అని కోరుతూ ప్రగతి విద్యాలయం తరపున మరియు విద్యార్థుల తరపున శుభాసిస్సులు మరియు అభినందనలు తెలిపారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



కూసుమంచి ప్రజా పాలన: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కూసుమంచి గ్రామంలో స్వఛ ఈ సేవ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ క్రయక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడిఓ పాల్గొని స్వచ ఈ సేవ కార్యక్రమాన్ని ప్రారంబించారు. గ్రామంలోని పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకున్నపుడే ఆరోగ్యము భాగుంటుందని ఎలాంటి విష జ్వరలకైనా మురికి గుంటలను తడి పొడి చెత్తలను దూరంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో జే వి ఆర్ కళాశాల విద్యార్థులు, ఎంపిటిసి బారి శ్రీను , బి వీరభద్రం, ఆసిఫ్ పాషా ,విరవెల్లి నాగేశ్వరరావు , కే మైపాల్ ,పాపారావు , మాదాసు ఉపేందర్ , యుఆర్ డి ఓ , గ్రామ పరిశుద్ద కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి కార్పొరేషన్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



మేళ్లచెరువు(ప్రజాపాలన)న్యూస్. మేళ్లచెరువు మండల పరిషత్ కార్యాలయంలో నిన్న మంగళవారం బి.సి.కార్పొరేషన్ లబ్దిదారులకు ఒకొక్కరికి యాభై వేల రూపాయల చొప్పున 24మంది లబ్దిదారులకు 12లక్షల రూపాయల విలువ గల చెక్కు లను అందజేశారు. ఈకార్యక్రమంలో యం.పి.డిఓ.ఇసాక్ గారు, జెడ్పీటీసీలు,యంపీటీసీలు,కార్యదర్శులు, సీనియర్ అసిస్టెంట్, పలువురు అధికారులు, లబ్ధిదారులు,పాల్గొన్నారు.

## "మహబూబాబాద్ జిల్లా యువజన సంఘం" అడహాక్ కమిటీ ఏర్పాటు

మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25 (ప్రజా పాలన): మంగళవారంరోజు మహబూబాబాద్ జిల్లా పట్టణ పద్మశాలి భవన్ లో జిల్లా అధ్యక్షుడు గద్దె రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో "మహబూబాబాద్ జిల్లా యువజన సంఘం" అడహాక్ కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. వారిలో కస్తూరి శ్రావణ్ కుమార్, బొద్దుల రంజిత్ కుమార్ నేత, దొంతు నరేష్, కైరంకొండ శ్రీశైలం, మోత్కూరి ఉమేష్, మెతుకు కుమార్, అందె భాస్కర్, క్రాంతి రఘు, చిలువేరు రాజు, ఆడెపు సూర్య ప్రకాష్, రచ్చ రాజులను నియమించి, మిగితా 16 మండలాల్లోని మండల కమిటీ వేయాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కైరంకొండ యాదగిరి, గౌరవ అధ్యక్షుడు అనుమల వెంకటేశ్వర్లు, ముల్క క ృష్ణ మూర్తి, గౌనె రవి, కూరపాటి ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర్లు కార్యదర్శి చలమళ్ళ నారాయణ, భద్రయ్య, చిలకమూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భారత ప్రజల వరం ఆయుష్మాన్ భారత్ పథకం

## మహోన్నత వ్యక్తి పండిత్





శేర్లింగంపల్లి ప్రజాపాలన న్యూస్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తేదీ 25/09/2018 ఉదయం 9 గంటలకు పండిత్ దినదయల్ ఉపాధ్యాయ జయంతి సందర్బంగా హబ్బిస్ పెట్ లో.. బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ1952లో భారతీయ జన సంఘ్లో చేరి ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యాడు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొనసాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణంతరము పార్టీ బాధ్యతలు భుజానవేసుకొని విజయపథంలో నడిపించారూ అని కొనియాడారు..భారతీయ జనసంఘ్కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడన్నాడు....మహోన్నత వ్యక్తి పుట్టిన రోజు అని అన్నారు...అనంతరం భారత్ ఆయుష్మాన్ పథకం గురించి బస్తీలల్లో తిరుగుతూ ప్రచారం చేస్తూ బస్తి వాసులందరూ ఆయుష్మాన్ పథకాన్ని ఉపయోగించుకోవలన్నారు 5 లక్షల వరకు ఆరోగ్య ఖర్చులను మోదీ ప్రభుత్వం (కేంద్ర ప్రభుత్వం) భరిస్తుంది అన్నారు ..ఈ విధంగా ప్రజల అభివ ృద్ధి కోసం అనేక పథకాలను బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు కాబట్టి శేరిలింగంపల్లి నియోజకవర్గములో బీజేపీ కి పట్టం కట్టాలని బస్తి వాసులను కోరడం జరిగింది ...బీజేపీ గెలిపిస్తే నియోజకవర్గము అన్ని విధాలుగా అభివ ృద్ధి చెందే విధంగా క ృషి చేస్తామన్నారు....ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవిగౌడ్, కోటేశ్వరరావు, యాదగిరి,లక్ష్మయ్య అలాగే బీజేవైఎం నాయకులు జితేందర్, వివేక్, కిషన్ ,మన్యం , మహేష్ ,రాజు ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# జెండా కాదు ప్రజా ఎజెండానే ముఖ్యం

◆బాణోతు మోహన్ లాల్

◆ఆత్మ హత్య చేసుకున్న వ్యక్తి

### కుటుంబానికి ఆర్థిక సాయం, ఓదార్పు



మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 25 (ప్రజా పాలన): కేసముద్రం మండల కేంద్రంలోని కట్టు కాలువ తండాకు చెందిన అంగోత్ వీరు (30) కుటుంబ కలహాలతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారు. అతనికి ముగ్గురు ఆడ పిల్లలు వున్నారు. కాగా, గ్రామ పెద్దలు ద్వారా విషయం తెలుసుకున్న మానుకోట తెదేపా నాయకులు బానోతు మోహన్ లాల్ తన సహచర బ ృందంతో గ్రామాని వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 4 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం గ్రామం లోని ప్రజలతో ముచ్చటించిన మోహన్ లాల్ ప్రజల అవసరాలను, ఇప్పటికే ఉన్న సదుపాయాలను, కావాల్సిన అభివ ృద్ధి పనులను గురించి అడిగి తెల్సుకున్నారు. ప్రజలందరి కష్ట సుఖాలలో పాలు పంచుకునేందుకు తాను రాజకీయ రంగ ప్రవేశం చేశానని, ప్రజల సమగ్ర అభివ ృద్ధే తన లక్ష్యమని, రాబోయే ఎన్నికలలో తప్పక పోటీ చేస్తానని, మీ అండదండలు నాకు కావాలని, నిజాయితీ గల కుటుంభం, నేపథ్యం ఉన్న నన్ను ఆశీర్వదిస్తే ప్రతి గ్రామం, తండాలనే తేడా లేకుండా సమగ్ర అభివ ృద్ధి చేసి చూపుతానని అన్నారు. అలాగే తనకు జెండాలు కాదు ప్రజల ఎజెండానే ముఖ్యం అని మోహన్ లాల్ అన్నారు. గ్రామంలోని సమస్యలన్నింటిని క్రోడీకరించి మల్లి ఈ సారి వచ్చినప్పుడు గ్రామ ప్రజలందరి సమక్షంలో సమస్యలను ఏ విదంగా పరిష్కరించుకోవాలో పార్టీలకు అతీతంగా చర్చించుకుందాం అని మోహన్ లాల్ ప్రజలకు చెప్పడం జరివింది. ఈ కార్యక్రమంలో చెవిటి ఐలయ్య, లింగుస్వామి, శేఖర్, శ్రీనివష్, మంగ్య, చింతల కుమారి, నరేష్, వెంకన్న రాజు, హనుమ, దేవేందర్, సత్యనారాయణ, సిద్దూ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 13 రోజుల గణపతి పూజకు హాజరైన హమీద్ పటేల్



శేర్లింగంపల్లి ప్రజాపాలన న్యూస్: కొండాపూర్ డివిజన్ రాఘవేంద్ర నగర్ సీ బ్లాక్ లో 13 రోజుల గణపతి పూలజకు హాజరైన స్థానిక కార్పొరేటర్ షెక్ హమీద్ పటేల్ ఈ పూజలకు రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు కుమార్ జనరల్ సెక్రటరీ రాజేష్ సెక్టర్ ఎస్ ఐ రాజేంద్ర కాలనీ కమిటి సభ్యులు నిర్మల ,కృష్ణ కనకయ్య ప్రసాద్ తదితరుల పాలుగొనరు.



**కూకట్ పల్లి : (ప్రజాపాలన ) కే.పి హెచ్ .బి కాలనీ రోడ్ నెంబర్ 2 లో మైత్రి బలాబలికాల ఆశ్రమం నూతన ప్రాంగణం ను తాజా మాజీ ఎమ్మెల్యే మాధవరం ప్రారంభించారు .**

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శిగా ..ఎండి యాకుబ్ పాషా



గూడూరు. సెప్టెంబర్25:(ప్రజా పాలన )మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గాజుల గట్టు గ్రామానికి చెందిన ఎండి యాకుబ్ పాషను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా టీపీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఖాజా ఫక్రుద్దీన్ గారు నియమించారు ఈ కార్యక్రమంలో ఎండి యాకుబ్ పాషా గారు మాట్లాడుతూ తన చిన్ననాటి నుండి అహర్నిశలు ప్రజలకు సేవ చేస్తున్నానని మరియు మైనారిటీల అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని నా యొక్క సేవలు మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గుర్తించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా గా నియమించారని తెలిపారు నాకు సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాజా ఫక్రుద్దీన్ గారికి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేం నరేందర్ రెడ్డి గారికి గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు నాపై నమ్మకం ఉంచి నాకు పదవి బాధ్యతలు అప్పగించినందుకు మైనార్టీల అభివృద్ధి సంక్షేమానికి పాటుపడతానని అన్నారు.

# గూడూరు మండలంలో బీజేపీలోకి భారీగా చేరికలు

## గిరిజన మోర్చా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు లక్ష్మణ్నాయక్



గూడూరు . సెప్టెంబర్మం 25 : (ప్రజా పాలన ): మంగళవారం గూడూరు మండలం భూపతి పేట గ్రామపంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీల నుండి 80 మంది యువతీ యువకులు బిజెపి పార్టీ లో చేరడం జరిగింది.తోట దస్రుతండాలో 130 మంది అదేవిధంగా గోవిందపురం లో ప్రశాంత్ గారి ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుండి 60 మందినీ బిజెపిలోకి గిరిజన మోర్చా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు లక్ష్మణ్ నాయక్ గారి ఆధ్వర్యంలో కండువలు కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ భూక్యా బుజ్జి టీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త వాంకుడోత్ మంగమ్మ గారిని పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఒక ధర్మ రాజు పరిపాలన ఏ విధంగా ఉంటుందో మోడీగారి పరిపాలన అదే విధంగా ఉందనీ ఇవాళ టీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పరిపాలన సాగిస్తుందని అన్నారు .అదే విధంగా కేంద్రం నుండి అనేక పథకాలను మోడీ నేరుగా ప్రతి గ్రామా నికి తండాకు లబ్ది చేకూరేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరిస్తూ ఆడపిల్లలకి సుకన్య యోజన పథకం అలాగే దేశంలో గ్యాస్ లేని కుటుంబాలకు మోడీ గారు ఉజ్వల పేరుతో ఉచితంగా గ్యాస్ లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు .వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తూ రాబోయే ఎన్నికల్లో మీరంతా సైనికుల్లా పని చేయాలని అన్నారు .ఇట్టి కార్యక్రమంలో పేరాల సురేందర్ రాంబాబు బీజేవైఎం మండల అధ్యక్షులు పాప నీ రమేష్ మెరుగు మల్లేశం ఎలా గం రవి బిజెపి బీసీ సెల్స జిల్లా అధ్యక్షులు మ్యెట సుధాకర్ రాపర్తి వెంకన్న శ్రీశైలం రవి సింగ్ రాథోడ్ అరవింద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేస్తాం

### - బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు యాప సీతయ్య



మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23 (ప్రజా పాలన):కురవి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన శక్తి కేంద్ర ఇంచార్జిల సమావేశం కురవి మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మానుకోట జిల్లా అధ్యక్షులు యాప సీతయ్య మాట్లాడుతూ ఉనికి కోసం కాదు బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థులు ఇప్పటికే నలుగురు వ్యక్తులు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వారి బయోడేటా సమర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా ఇంచార్జి నందకుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా బాలు నాయక్, ఆర్టీఐ సెల్ జిల్లా కన్వీనర్ ధర్మరపు వెంకన్న, వెంకటేశ్వర్లు, జెట్టి వెంకన్న, నగేష్, సాయి కుమార్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ద్వితీయ మహాసభ




వలిగొండ ప్రజా పాలన :-మండల కేంద్రంలో దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున కామ్రేడ్ పోలేపాక యాదయ్య సిపిఐ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో మండల ద్వితీయ మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్య అతిథులుగా కామ్రే ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శ ఇమ్రాన్ హాజరై వారు మాట్లాడుతూ 1920 అక్టోబరు 31న కార్మికుల హక్కుల సాధన కోసం దేశంలో 45 కోట్ల మంది కార్మికులు ఉన్నారని వారి కోసం 1920 సంవత్సరంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని , పాలకులు సమగ్ర సంక్షేమ చట్టం రూపొందించడంలో పూర్తిగా విఫలమయ్యారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా రూపొందించే ప్రయత్నం పాలకులు చేస్తున్నారని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని చెప్పి కనీస వేతనాల చట్టం అమలు చేయలేదని, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను పూర్తిగా విస్మరించారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడి కార్మికుల హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కామ్రేడ్ బోడ సుదర్శన్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ఎలగందుల అంజయ్య ,రైతు సంఘం సీనియర్ నాయకులు కామ్రేడ్ సలిగంజి వీరస్వామి ,జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ యాదగిరి ,సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ సుదర్శన్ ,ఏఐటీయూసీ మండల కార్యదర్శి మరియు కార్మిక సోదరులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీనదయాల్ జయంతి



చిట్యాల25(ప్రజాపాలన) భరతమాత ముద్దుబిడ్డ , ఏకాత్మ మానవతా వాది సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తిప్రదాత , భారతీయ జన్ సంఘ్ ,బీజేపీ మూలపురుషుడు పండిట్ దీనదయల్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు గుండెపురెడ్డి సమ్మిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి వారు బోధించిన సిద్ధాంతాలను అనుసరిస్తూ, వారి అకుంఠిత కార్యదక్షత,దేశ భక్తి నుండి స్ఫూర్తి పొందుతూ వారికి ఘన నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి బుర్ర వెంకటేష్ గౌడ్,రవీందర్, సురేష్,శ్రీకాంత్, రఘు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డలో ఎక్సిబిషన్ ప్రారంభం



మొదటి సారిగా ఎర్రగడ్డ లో ఎక్సిబిషన్ ప్రారంభించిన నందుకు ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఎక్సిబిషన్ సీనియర్ టీ ఆర్ యెస్ నాయకుడు కొలన్ బాల్ రెడ్డి ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇలాంటి ఎక్సిబిషన్ వినోదం విజ్ఞాన తో పాటు అనందం కల్గిస్తాయన్నారు. నిర్వాహకులు బాబా జానీ , మొహ్మద్ మీరజ్, మొహ్మద్ పాషా, సమీర్ లు మాట్లాడుతూ ఎర్రగడ్డ లో ఎక్సిబిషన్45 రోజులూ ఉంటుంది అని ప్రవేశ రుసుము అతి తక్కువగా ఉండడంతో పాటు వస్తువులు తక్కువ ధరకే లభిస్తాయి అని తెలిపారు. చేనేత వస్త్రాలు, అన్ని రకాల తిను భండా రాలు , చిన్న పిల్లలు నుండి అన్ని వయసు లు వారి కి ఒకే వేదిక అని తెలిపారు.

# పండిట్ దీన్దయాల్ జయంతి వేడుకలు నిర్వహించిన బిజెపి



కూకట్ పల్లి : (ప్రజాపాలన ) సెప్టెంబర్ 25 పండిట్ దీన్దయాల్ జయంతి సందర్భంగా జయంతి వేడుకలునుడు నిర్వహించారు . కూకట్ పల్లి బి జె పి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ఇలాంటి ఉన్నత వ్యక్తులను మనమును ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు . . బి జె పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మాధవరం కాంతారావు మాట్లాడుతూ బి జె పి నాయకుల మనోభావాలు పండిట్ దీన్దయాల్ లాంటి మహానుభావుల చరిత్రలు చుస్తే అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులూ ఎం .లక్ష్మి ,బి .రేవతి ,కే . సంధ్య , మోహన్ రెడ్డి ,శంకర్ ,మల్లేష్ ,శ్రీకర రావు , అనిల్ ,అఖిల్ రెడ్డి ,రవి కుమార్ గౌడ్ ,రామ్మోహన్ లు పాల్గొన్నారు .

# మధిర సీటుపై రసవత్తర పోటీ ?







ఖమ్మం,ప్రజాపాలన : ముందస్తు ఎన్నికల నేపద్యంలో లో అక్టోబర్ లో నోటిఫికేషన్ సమీపిస్తుండటంతో మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం, బోనకల్, మధిర, చింతకాని, ముదిగొండ మండల్లాల్లో ఆయా రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ముఖ్యంగా చూసుకుంటే అధికార టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమలరాజ్ ను అభ్యరిగా ఆ పార్టీ టికెట్ అధికారికంగా ప్రకటించగానే ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతుందని చెప్పవచ్చు. ఇప్పటికే అనేక గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నాయకులను కలుస్తూ అధికార టిఆర్ఎస్ పార్టీ ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెల్లే ప్రయత్నం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు తో సంత ృప్తి చెందిన వివిధ పార్టీలకు చెందిన కుటుంబాలను పార్టీలో చేర్పులు కూడా జరుగుతున్నాయి. మళ్ళీ అధికారం లోకి వస్తే మధిర నియోజకవర్గమును తెలంగాణ చిత్ర పటం లో అభివ ృద్ధి లో ముందంజలో ఉండేటట్లు చేస్తామని హామీలను ప్రజలకు వివరిస్తున్నారు. కమలరాజ్ గెలుపు కొరకు మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి ఇప్పటికే రెండుసార్లు నియోజకవర్గములో పర్యటించడం జరిగింది. రాష్ట్ర రాజకీయాల్లో కీలక మైన వ్యక్తి గా చెప్పుకొనే టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ అధిష్టానం

టిక్కెట్ ను దరిదాపు ఖరారు చేశారు. ఆయన కూడా ఎర్రుపాలెం నుండి ఆత్మ గౌరవం యాత్ర పేరుతో తమ ఎన్నికల ప్రచారమును మొదలుపెట్టటం జరిగింది. భట్టి తన ప్రచారంలో టిఆర్ఎస్ అంతం కాంగ్రెస్ పంతం అనే నినాదంతో ప్రజల ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. అధిష్టానం భట్టికి టీపీసీసీ లో ప్రచార కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత పార్టీ బాధ్యత లు పెరిగినట్లు చెప్పవచ్చు. నియోజకవర్గ స్థాయిలో పట్టున్న సిపిఎం పార్టీ తమ అభ్యరిగా ఇటీవల టిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ ను ఆశించి భంగపడ్డ డా. కోట రాంబాబు ఆ పార్టీ కి రాజీనామా చేసి బి ఎల్ ఎఫ్ లో తమ అనుచరులతో ఖమ్మం లో చేరటం జరిగింది. మధిర బి ఎల్ ఎఫ్ అభ్యర్థి గా సిపిఎం కోట రాంబాబు కు ఖాయం అయి నట్లు ఆయన ఎన్నికల ప్రచారమును బట్టి చెప్పవచ్చు.

టిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమలరాజ్ గతంలో సిపిఎం, వైసిపి పార్టీలలో పని చేసి ఎమ్మెల్యే గా రెండుసార్లు పోటీ చేసి ఓటమి చెందారు. పొంగులేటి శినన్న నాయకత్వంలో అధికార పార్టీలో చేరారు. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓట్లతో పాటు వైసిపి,సిపిఎం లలోని కొన్ని ఓట్లు కలిసొచ్చే అవకాశం లింగాల కు వున్నట్లు తెలుస్తోంది. రెండుసార్లు ఓటమి చవిచూసిన కమలరాజ్ కు ఈసార ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల సానుభూతిని చూపిస్తారనే చర్చ కూడా జరుగుతోంది. బిఎల్ ఎఫ్ అభ్యర్థి గా పోటీ చేయబోయే కోట రాంబాబు కు నియోజక వర్గంలో తమ సామాజిక వర్గం నుంచి 30 వేల ఓట్లు ఉన్నాయని , సిపిఎం కు దాదాపు 30 వేల ఓట్లు ఉన్నాయని ఆ పార్టీ ఎన్నికల్లో కాంగ్రెస్, టిఆర్యస్ కు గట్టి పోటీని ఇచ్చి తమ సత్తా చాటి గెలుపును కైవసం చేసుకొనున్నట్లు సిపిఎం శ్రేణులు అంచనాలు వేస్తున్నాయి.

తాజా మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మల్లు భట్టి విక్రమార్క రెండుసార్లు మధిర నియోజక వర్గంలో ఎమ్మెల్యే గా గెలిచి కాంగ్రెస్ హయాంలో డిప్యూటీ స్పీకర్ గా పని చేసి ఐదు మండలాలలో అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మధిర గడ్డ పై మంచి పట్టున్న నేతగా అధిష్టానం భావించి మళ్ళీ బరి లోకి దింపినట్లు తెలుస్తోంది.భట్టి ఈసారి తమ ప్రత్యర్థి పార్టీలను ఎదుర్కోవాలంటే వ్యూహ రచన ఏ విధంగా ఉంటాడో వేచిచూడాలి. కాంగ్రెస్ కు ఓటు బ్యాంకు పటిష్టంగా ఉందని చెప్పుకోవచ్చు. కానీ ఐదు మండలాల్లో ద్వితీయ శ్రేణి నాయకత్వం రెండుసార్లు గెలిచిన పట్టిచ్చుకోలేదనే ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది. కానీ ఇప్పటికీ మల్లు భట్టి విక్రమార్క నే విజయం వరిస్తుందని ప్రజలలో చర్చ జరుగుతోంది. భట్టికి 20 వేల మెజారిటీ వస్తుందని కాంగ్రెస్ నాయకత్వం బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ద్వితీయ శ్రేణి నాయకుల్ని కలుపుకొని పోకుండా ఉంటే భట్టికి ఇబ్బందులు ఎదురవ్వడం ఖాయమని చెప్పవచ్చు. తమ గెలుపు కోసం భట్టి ఏ విధమైన ప్రణాళిక తో ముందుకు వెళ్తారో , వ్యూహాత్మక మైన రచనలు చేసి మెజార్టీ గెలుపు కోసం ఏ విధంగా ప్రయత్నం చేస్తారో, పొత్తులో భాగంగా టిడిపి,సీపీఐ ఏవిధంగా కలిసొస్తాయో వారిని తమ ఓటు బ్యాంకు గా మార్చికుంటారో వేచి చూడాలి.

ఏది ఏమైనా ఈ సారి ముందస్తు గా జరిగే ఎన్నికల్లో త్రిముఖ అభ్యర్థుల రసవత్తరమైన పోరులో మధిర గడ్డపై ఏ పార్టీ జెండా ఎగుర వేస్తుందో ప్రజల మనసులో ఏ అభ్యర్థి ని గెలిపిస్తే మధిర ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారో తెలియాల్సి వుంది.

## సమస్యల నిలయంగా లచ్చగూడెం ప్రాథమిక పాఠశాల



ఖమ్మం, ఏన్కూర్,ప్రజాపాలన .మండల పరిధిలోని లచ్చగూడెం ప్రాథమిక పాఠశాల సమస్యల నిలయంగా మారింది పాఠశాల చుట్టూ ప్రహరీ లేకపోవడం వలన సాయంత్రం వేళ మందుబాబులు మద్యం సేవించి సీసాలుఅక్కడే వదిలేస్తున్నారు ఉదయం పాఠశాలలో వాళ్ల వలన విద్యార్థులకు ఖాళీ సీసాలు దర్శనమిస్తున్నాయి విద్యను అవలంబించాల్సిన పాఠశాలల్లో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి అదే విధంగా ప్రక్కన పంట చేలు పెరిగిన తుప్పల వలన పాములు తేళ్లు సంచరిస్తున్నాయి మంగళవారం నాడు ఓ త్రాచు పాము పాఠశాల ఆవరణంలోవిద్యార్థులు చూసి భయ భ్రాంతులు చెందారు అది చూసిన గ్రామస్తులు పామును కర్రలతో కొట్టి చంపేశారు .విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలో పంపాలంటే చాలా భయంనికిలోనవుతున్నారు చదువుల కోసం వెళ్తే ప్రాణాలు పోతాయనా భయంతో వణికి పోతున్నారు ఉపాధ్యాయులు పై అధికారుల ద ృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్ళినా ప్రయోజనం లేకుండా పోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందినవారు

## ఉద్యమకారులకి మొండి చేయి

కరకగూడెం సెప్టెంబర్ 24 ప్రజాపాలన న్యూస్: తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమచేసిన ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం మొండి చెయి చుపించింది అని టిజెయస్ జిల్లా నాయకులు డా॥ గోపగాని శంకర్‌రావు అన్నారు. సోమవారం కరకగూడెంలో ఏర్పటుచేసిన విలేకర్ల సమవేశంలో ఆయన మాట్లాడుతు పినపాక నిమోజకవర్గ పరిదిలోని గ్రామ స్థాయి నుండి తెలంగాన జన సమితి భలోపెతం కోసం కృషిచేస్తం అన్నారు. కెసిఅర్ అక్రమ పరిపాలన సాగించారు అన్నారు. దతిలకు ముడు ఏకరల భూమి ఏక్కడ పంపీణీ చేశారు అని విమసించారు. గిరిజనులు, ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ ఏమయిందన్నారు. మా ఉరు మా ప్రణలిక అన్నారు కాని ప్రనలిక మరిచారు మా ఉరు మిగిలిందన్నారు. అపదర్మ మఖ్యమంత్రి గరడి మాటలు ప్రజాలు నమే పరిశితిలేరు అన్నారు. రాష్ట్రంలో టిఅర్యస్ పార్టి 15 నుండి 19 స్థానాలు మత్రంకుడా గెలవరు అన్నారు. ఈ కార్యక్రమంలో టిజెయస్ కో కన్వినర్ దెవనందం, పినపాక నియోజకవర్గ ఇంచర్జి పగదల కారునకర్ తదితరులు పాల్టోన్నారు.



## ఎంపీపీ బాధ్యతలు స్వీకరించిన వైస్ ఎంపీపీ రాచమల్ల సురేష్



మెట్ పల్లి: సెప్టెంబర్25 (ప్రజాపాలన) మెట్ పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గురిజల రాజు ని 24 జులై 2018 రోజున అవిశ్వాస తీర్మానం నెగ్గినందున తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 సబ్ సెక్షన్ (2), 263(5) చట్టం ప్రకారం ప్రభుత్వం గురిజల రాజ్ ని పదవీ నుండి తొలిగించడం జరిగింది. అధ్యక్షన పదవీ తొలిగించడం వలన కొరత ఏర్పడింది, పంచాయితీ రాజ్ చట్టము 2018 పరిచ్ఛేదం 160 (4) ప్రకారం అధ్యక్షన పదవీ ఖాళీగా ఉన్నప్పుడు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొత్త అధ్యక్షుడు ఎన్నుకోబడేంతవరకు అధ్యక్షుని అధికారములను వినియోగించవలెను మరియు పూర్తి భాద్యతలు స్వీకరించడం జరుగుతుంది. చట్టాన్ని అనుసరించి సోమవారం రోజున ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ అధ్యక్షన పదవిని స్వీకరించాడు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పుష్పగుచ్చని అందించి అభినందించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, ఎమ్మార్వో సుగుణకర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పైళ్ల ఫౌండేషన్ ఆర్థిక సాయం అందజేత

వలిగొండ ప్రజా పాలన :- మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన ఎలిమినేటి బలరాజ్ కాలికి సర్జరీ జరిగినందున పైళ్ల ఫౌండేషన్ ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం మచ్చగిరిగుట్ట మాజీ చైర్మన్ తుమ్మల వెంకటరెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో ఎలిమినేటి సత్యనారాయణ, గుణగంటి సత్తయ్య ,వెల్మకన్నే వెంకటేశం, తదితరులు పాలుగొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏఓ



కల్లూరు, ప్రజాపాలన న్యూస్, సెప్టెంబర్ 25 : మండల పరిధిలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారి రూప మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు అమ్మాలంటే ఓ ఫామ్స్ తప్పని సరిగా కావాలని, పురుగు మందులు కావాలంటే పిసిలు, లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని దుకాణదారులకు సూచించారు. ఎంఆర్పి కంటే ఎక్కువ ధరకు అమ్మితే డీలర్ లైసెన్సు రద్దుకు సిఫారసు చేయటం జరుగుతుందని హెచ్చరించారు. రైతు అడిగిన కంపెనీ మందులను అమ్మాలని, నాసిరకం మందులు అంటకడితే చర్యలు తప్పవన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో పిడమర్తి పూజలు



కల్లూరు, ప్రజాపాలన న్యూస్, సెప్టెంబర్ 25 : సత్తుపల్లి నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పిడమర్తి రవి ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2019 ఎన్నికల్లో నన్ను ఎంఎల్ఏగా గెలిపించాలని స్వామివారిని వేడుకున్నారు. ఆయన వెంట ఆత్మ చైర్మన్ కట్టా అజయ్‌కుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలేపు రామారావు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పసుమర్తి చందర్‌రావు, ఎంపిపి వలసాల జయలక్ష్మి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కాటేపల్లి కిరణ్‌కుమార్, పార్టీ ఉపాధ్యక్షుడు ఉస్మాన్, ఉబ్బన ప్రభాకర్, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వయోజనులందరి హక్కు - కలెక్టర్ శరత్

బీరుపూర్: సెప్టెంబర్ 25 (ప్రజాపాలన) బీరుపూర్ మండల్ చిన్నకొల్వాయి గ్రామంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ ఎ. శరత్ ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతీ ఒక్కరు ఓటరు లిస్టులో పేరు ఉన్నదా లేదా పరిశీలించుకోవలని సూచించారు. స్కూల్ విద్యార్థులచే మరియు గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ఓటరు గా నమోదు అయినామ లేదు చూసుకోవాలి అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకుని తీరాలని పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల్లో ఏమన్నా తప్పులు దొర్లితే ఇంటి పేరు వయస్సు సరి చేసుకోవాలని సూచించారు. (బూత్ లెవల్ ఆఫీసర్స్)ప్రతి ఇంటింటికి వెళ్లి ఓటర్ గా లిస్టులో ఉన్నదా లేదా పరిశీలించాలని వారికి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నరేందర్ ఎంపీపీ శారద రమణ తహశీల్దార్ చల్ల తిరుపతి గీర్దావార్ ముక్తార్ అలీ వీఆర్వో సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# బైరవాని చెరువుల్లో 3 లక్షల చేప పిల్లల పంపిణీ





దామరచర్ల :దామరచర్ల మండల కేంద్రంలోని చేప పిల్లల పంపిణీ లో భాగంగా మంగళవారం నాడు దామరచర్ల మండల పరిధిలోని నాగుల చెరువు భైరవ నీ చెరువులలో సుమారుగా 3 లక్షల చేపపిల్లల్ని చెరువుల్లోకి వదలటం జరిగింది సహకార సంఘం మత్య సహకార సంఘం నకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మత్య అభివ ృద్ధి పథకం ద్వారా జాలర్లకు 41 మందికి 41 టీవీఎస్ ఎక్సెల్ వాహనాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా మత్స్యకారులకు కిట్ వల ఎలక్ట్రికల్ కాంట ఐస్ బాక్స్ డబ్బాలను పంపిణీ చేయడం జరిగింది లబ్ధిదారులు అనంతరం భారీ ర్యాలీ చేపట్టి ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ విఆర్వో అంజయ్య దామరచర్ల మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నూకల అంజయ్య రఘు గోపి లక్ష్మయ్య మత్స్యకార సంఘం సభ్యులు పాల్గొన్నారు

# పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 102 వ జయంతి

చౌటుప్పల్ (గ్రామీణం,(ప్రజా పాలన)భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పండిత్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ 102వ జయంతివేడుక జరుపుకోవటం జరిగినది.పండిత్ దిన్ దయాళ్ గారు అంత్యోదయ భావం తన ప్రసంగాలు చెప్పుతూ ఉండేవారని,ప్రభుత్వ పథకాలు,అట్టడుగు వారికీ,బీదకుటుంబాల వారికీ చేర్చాలని తాపత్రయ పడేవారని రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి శ్రీ మన్నే ప్రతాప్ రెడ్డి గారు కొనియాడినారు ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం నుండి మెట్రో రైల్ కు నిధులు పంపిన.మెట్రో రైల్ ప్రారంభంలో ఒక కేంద్ర మంత్రి ఫొటో ప్రచురించకపోవటం .రాష్ట్ర ప్రభుత్వం వెకిలి చేష్టలకు నిదర్శనం అని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దాసోజు బిక్షమా చారి వైస్ ఎమ్ పి పి కాయితి రమేష్ గౌడ్.పాలకుర్ల జంగయ్య గౌడ్.ఎలుకరాజు కోటయ్య .వనం ధనుంజయ్య .కంచర్ల గోవర్ధన్ .క ృష్ణ.బడుగు క ృష్ణ.కడవేరు పాండు.పోలోజు వెంకటాచారి .వనం హరిక ృష్ణ .ఉబ్బు బుచ్చయ్య.తదితరులు పాల్గొన్నారు



# రెండో రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు



మధిర, సెప్టెంబర్ 25 : మధిరలో చేపట్టిన రిలేనిరాహారదీక్ష మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలకు ప్రైవేట్ విద్యాసంస్థల అధినేతలు అంజన్‌బాబు, బూసా కోటేశ్వరరావు, గుర్రం శ్రీకాంత్, కొలగాని శ్రీను, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంబూరి జనార్ధన్, వాసంశెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో దీక్షా శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్నటువంటి మంచిచెడులను ప్రపంచానికి తెలిపే మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఉంటానికి గూడు లేక రోడ్డుకెక్కడం ఎంతో బాధాకరమైన విషయమని, ఎన్నో కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి ఉపయోగం లేనటువంటి కార్యక్రమాలను చేస్తున్న ప్రభుత్వం వీరి పట్ల వివక్షత చూపించటంతో దీక్షలను చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, వారి న్యాయమైన కోర్కెను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్, రమణగుప్తా, రంగా హన్మంతరావు, అద్దంకి రవి, తలుపుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు అయితం వెంకటేశ్వరరావు, తాళ్ళూరి హరీష్, భద్రయ్య, సిపిఎం నాయకులు కట్టా గాంధీ, రామనర్సయ్య, మండవ కృష్ణారావు, సిపిఐ నాయకులు మందడపు నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు, ఎంఆర్‌పిఎస్, బిజెపి నాయకులు, వాసవి క్లబ్, కిరాణా మర్చంట్ సభ్యులు, పలు ప్రజా సంఘాల నాయకులు వచ్చి సంఘీభావం తెలిపారు. రెండవరోజు దీక్షలో పాగి బాలస్వామి, రావూరి కృష్ణప్రసాద్, పసుపులేటి శ్రీనివాసరావు, నాని, సుధీర్, సందీప్, చిలువేరు సాంబశివరావు తదితరులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రావిరాల శశికుమార్, జివి, నాళ్ళ వెంకటేశ్వరరావు, యోగేష్, కొంగర మురళీ, ముువ్వా మురళీ, తాళ్ళూరి అప్పారావు, రాము, దోర్నాల వేణు, నాగరాజు, పడికంటి మురళీ, వెంకట్, సందీప్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఒక్కటైనా దక్కేనా!

## ❖పూర్వ ఖమ్మం జిల్లాలో మూడే జనరల్ స్థానాలు
## ❖టిక్కెట్ల కోసం బీసీ నాయకుల ప్రయత్నాలు

ఖమ్మం,ప్రజాపాలన: శాసనసభకు ముందస్తు ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాజకీయ సందడి నెలకొంది. రెండు జిల్లాల్లోని పది నియోజకవర్గాలకు తెరాస అభ్యర్థులను అధినేత కేసీఆర్ ఇప్పటికే ప్రకటించగా.. ప్రచారంలో వేగం పెంచారు. విపక్షాలు పొత్తులు, ఎత్తుల్లో తలమునకలయ్యాయి. ఏ స్థానం ఏ పార్టీకి దక్కుతుందో? దక్కిన స్థానంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎవరో? ఇంకా స్పష్టత రాకపోవడంతో జనాల్లో ఆసక్తి నెలకొంది. ఇవన్నీ ఒక ఎత్తయితే ఎన్నికల బరిలో దిగేందుకు రాజకీయ పార్టీలు తమకు టిక్కెట్లు ఇవ్వాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు. ఉభయ జిల్లాల్లోని 10 స్థానాల్లో మూడు మాత్రమే జనరల్‌కు కేటాయించారు. గత కొన్ని ఎన్నికలుగా బీసీలకు టికెట్లు దక్కడం లేదన్న భావన ఆ వర్గంలో బలంగా నాటుకుంది. తాము ఓటు వేసేందుకేనా? పోటీ చేసేందుకు టిక్కెట్ ఇవ్వరా? అని పార్టీలను ప్రశ్నిస్తున్నాయి. ఉభయ జిల్లాల్లో సుమారు 7 లక్షలకు పైగానే బీసీ ఓటర్లు ఉన్నట్లు అంచనా. ఈ ఎన్నికల్లోనైనా టిక్కెట్ దక్కించుకోవాలని బీసీలకు చెందిన పలువురు నేతలు కొన్ని పార్టీల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు.

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని కొన్ని స్థానాల్లో అభ్యర్థుల గెలుపు, ఓటములను ప్రభావితం చేయగలిగిన సంఖ్యలో బీసీలు ఉన్నారు. 10 శాసనసభ స్థానాల్లో 05 ఎస్టీ, 02 ఎస్సీ, 03 జనరల్‌కు కేటాయించారు. జనరల్ స్థానాలు మినహా ఎక్కడ కూడా ఓసీ, బీసీలు పోటీ చేసే అవకాశం లేదు. పూర్వ ఖమ్మం జిల్లా రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరు. నేతలకు కొదవలేదు. ఆర్థిక, అంగబలంతో ఎన్నికల్లో నిలబడే సత్తా ఉన్న వారున్నారు. జనరల్ స్థానాల్లో టిక్కెట్ల కేటాయింపు విషయానికి వస్తే ప్రధానంగా రెండు వర్గాలకే అధిక ప్రాధాన్యం లభిస్తుందన్న వాదనలున్నాయి. జనరల్ స్థానాలు తక్కువగా ఉండటం.. ఒకటి, రెండు సామాజిక వర్గాలకే జనరల్ స్థానాల్లో ఆయా పార్టీలు టిక్కెట్లు కేటాయించడంతో బీసీల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. సీట్లు కావాలని అడిగినా ఏదో ఒక సాకుతో గతంలో ఇవ్వలేదని పలు ఉదాహరణలు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఒక సీటులో కూడా బీసీలు లేకుండా పలు పార్టీలు ఎన్నికలకు వెళ్తే రానున్న రోజుల్లో తమ సత్తా ఏమిటో చాటాలన్న కోణంలో బీసీలు మంతనాలు సాగిస్తున్నారు. చాప కింద నీరులా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బీసీలకు టిక్కెట్లు ఇచ్చే విధంగా పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తీసుకురావాలని భావిస్తున్నారు. ఇప్పటికే తెరాస అభ్యర్థులను ప్రకటించడంతో వారికి దీటుగా బీసీలను నిలబెడితే ఓటర్లను ఆకర్షించవచ్చని, తమ పార్టీ బీసీలకు టికెట్ ఇచ్చినట్లు ప్రచారం కూడా చేసుకోవచ్చని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో ఓ ప్రధాన పార్టీ బీసీలకు ఒక టిక్కెట్ కేటాయించాలని ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం.

గతంలో గెలిచిన బీసీ నాయకులు

– ఖమ్మం నియోజకవర్గం నుంచి రజబ్‌అలీ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1967లో కాంగ్రెస్ అభ్యర్థి ఎస్‌ఎస్‌పీ రావుపై సీపీఎం అభ్యర్థిగా రజబ్‌అలీ విజయకేతనం ఎగురవేశారు. 1972లో కాంగ్రెస్ అభ్యర్థి ముస్తాఫా కమల్‌ఖాన్‌పై సీపీఐ అభ్యర్థిగా రజబ్‌అలీ గెలుపొందారు.

–కొత్తగూడెం నియోజకవర్గం నుంచి వనమా వెంకటేశ్వరరావు మూడుసార్లు విజయం సాధించారు. 1989లో తెదేపా అభ్యర్థి కోనేరు నాగేశ్వరరావుపై, 1999 తెదేపా అభ్యర్థి ఎ.నాగమణిపై, 2004లో కోనేరు నాగేశ్వరరావుపై కాంగ్రెస్ అభ్యర్థిగా వనమా వెంకటేశ్వరరావు గెలిచారు.

ౖ మధిర నియోజకవర్గం(ప్రస్తుతం ఎస్సీ) నుంచి ఇందిరా కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన బండారు ప్రసాద్‌రావు గెలిచారు. ఈ ఎన్నికల్లో జేఎన్‌పీ అభ్యర్థి మద్దినేని నర్సింహారావుపై ప్రసాద్‌రావు విజయం సాధించారు.

ౖ ఇల్లెందు నియోజకవర్గం(ప్రస్తుతం ఎస్టీ) నుంచి 1972లో వంగా సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేశారు. సీపీఐ అభ్యర్థి పామా కోటేశ్వరరావుపై సుబ్బారావు విజయం సాధించారు.

తాజాగా పరిస్థితి ఇలా..

తెరాస బీసీలకు టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదు. అందుకు బలమైన కారణం లేకపోలేదు. పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం తాజా మాజీ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి చెందిన వారే కావడంతో వారికే కేటాయించారు. పాలేరు నుంచి తెరాస అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు 2016లో నిర్వహించిన ఉప ఎన్నికల్లో గెలుపొందారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతగా తుమ్మలకు గుర్తింపు ఉంది. 2014 సాధారణ ఎన్నికల్లో కొత్తగూడెం తాజా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు గెలిచారు. ఆయన మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కొడుకు. ఖమ్మం తాజా మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ తెరాసలో ఉన్నారు. వీరు ముగ్గురు కూడా సిట్టింగులు కావడంతో తప్పనిసరిగా వారికే టికెట్లు ఇవ్వాల్సిన పరిస్థితి. మిగతా పార్టీల విషయానికి వస్తే ఇంకా జాబితాను ప్రకటించలేదు. మహాకూటమిగా కాంగ్రెస్–తెదేపా–సీపీఐ బరిలోకి దిగనుంది. వీరు బీసీలకు ఎంత వరకు ప్రాధాన్యం ఇస్తారన్న విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. మహాకూటమి, బీఎల్‌ఎఫ్‌లో బీసీలకు ఎవరు పెద్దపీట వేస్తారన్న విషయమై ఉభయ జిల్లాల్లో ఆసక్తి నెలకొంది.

## కులాంతర వివాహాలకు రక్షణ చట్టం తేవాలి

### ఏవైఎస్ జిల్లా కో కన్వీనర్ పుల్ల మల్లయ్య...

చిట్యాల25(ప్రజాపాలన)దేశవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ చట్టం తేవాలని ఏ వై ఎస్ జిల్లా కోకన్వీనర్ పుల్ల పుల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం రక్షణ కల్పించక పోవడం వల్ల దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వారి కోసం రక్షణ చట్టం తెచ్చి, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహం 10 లక్షల రూపాయలు, ప్రభుత్వ ఉద్యోగం, మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఆర్థిక సామాజిక కారణాలతోనే కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై దాడులు చేస్తున్నా కూడా ప్రభుత్వాలు ఇట్టి హత్య ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. వీటి కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు ప్రభాకర్, గుర్రపు రాజేందర్, నాయకులు సరిగొమ్ముల రాజేందర్, పుల్ల ప్రతాప్ ప్రతాప్, ఆనందం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్ దళ్ మచ్చా ద్రి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

వలిగొండ ప్రజా పాలన:– మండల పరిధిలోని వెంకటా పురం గ్రామంలో మంగళవారం రోజున భజరంగ్ దళ్ మత్స్యాద్రి యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలో బాగంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భజరంగ్ దల్ మచ్చద్రి యూత్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు బరిసెట్టి మధు, జక్కల మచ్చ గిరి కొంతం నరేందర్, మచ్చ గిరి నవీన్ రెడ్డి ,కోటిరెడ్డి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను 56శాతం పెంచాలి

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

చిట్యాల 25(ప్రజాపాలన) మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందేనని బీసీసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పెరుమండ్ల రాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహేందర్ గౌడ్ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ రాజకీయ రిజర్వేషన్లలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించకపోవడం వల్ల బీసీలు అన్యాయానికి గురై అవమానాలను ఎదుర్కొంటూ బానిసలుగా బ్రతుకుతున్నారని 56 శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్లను కేటాయించి బీసీలను రాజకీయంగా ఆర్థికంగా నిలదొక్కుకునేలా చూడాలని ఆయన కోరారు. అడుక్కునే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని బీసీలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నేపాలి రాకేష్, సంఘం నాయకులు మాచర్ల రఘు, గ జనాల రవీందర్, బండారి కుమార్ స్వామి, గాజర్ల అఖిల్, మంద నాగరాజు, గోల్కొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు



నెల్లికుదురు మహబూబాబాద్/ (ప్రజాపాలన): నెల్లికుదురు మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ దగ్గర ప్రతిష్ఠించిన గణపతి విగ్రహం లడ్డు ఒకటి పాట లేకుండా విగ్రహదాత సొంటిరెడ్డి రవీందర్ రెడ్డికి, మరొక లడ్డూ పాటలో పర్వతగిరి మండలం తుర్కల సోమారం గ్రామం గుంటూరు పల్లెకు చెందిన మురారి శెట్టి మహేష్ (అల్లం ఎల్లిగడ్డల సెటు) కు, మరొక లడ్డూ లక్కీ డ్రా తీయడం జరిగింది ఈ లక్కీ డ్రా విన్నర్ బొమ్మగాని వెంకన్న చిన్న కొడుకు లక్కీకి లక్కీ డ్రా రావడం జరిగింది, గణపతి విగ్రహం మీది వస్త్రాలు పెరుమాండ్ల మధు పాటలో గెలుచుకున్నారు, యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ అధ్యక్షులు సభ్యులు అందరూ కలిసి వీరి నలుగురికి లడ్డూలు వస్త్రాలు ఇచ్చి సన్మానించడం జరిగింది. అనంతరం పదకొండు రాత్రులు పూర్తి చేసుకున్న గణపతిని నిమజ్జనం చేసారు, ఈ కార్యక్రమానికి సహకరించిన యూత్ సభ్యులకు అందరికే పేరు పేరున క ృతజ్ఞతలు తెలిపిన యంగ్ స్టార్ యూత్ అధ్యక్షుడు.

## కానిస్టేబుల్ ప్రిలిమినరి పరీక్ష ఇన్విజిలేటర్లకు శిక్షణ

### ❖అధునాతన టెక్నాలజీ, 17 పరీక్ష కేంద్రాలు,7348 మంది అభ్యర్థులు
### ❖జగిత్యాల జిల్లా ఎస్పీ డా. సింధు శర్మ ఐపిఎస్





జగిత్యాల: బ్యూరో, సెప్టెంబర్ 25 (ప్రజాపాలన) జగిత్యాల జిల్లాకేంద్రంలో ఈనెల 30న ఆదివారం జరిగే కానిస్టేబుల్ ప్రిలిమినరి పరీక్ష నిర్వహించేందుకు నియమించబడిన ఇన్విజిలేటర్లకు కొండగట్టు జే.ఎన్.టి.యు కళాశాలయందు మంగళవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐ.పి.ఎస్ ఆధ్వర్యంలో జిల్లా పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, కానిస్టేబుల్ పరీక్షల నోడల్ అధికారి డీఎస్పీ వెంకట రమణ లు బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్స్ ఇన్విజిలేటర్, మెట్రిక్ ఫింగర్ ప్రింట్ పోలీస్ అసిస్టెంట్లకు, టెక్నీషియన్లకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధునాతన టెక్నాలజీ ఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగవన్నారు. జిల్లాలో మొత్తం 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 7348 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒక్కటి వరకు నిర్వహించబడే రాత పరీక్షను సజావుగా నిర్వహించేందుకు పోలీస్ నోడల్ అధికారిగా జగిత్యాల డిఎస్పి వెంకటరమణను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలని, చేతులకు గోరింటాకు వేసుకోకూడదని, ఆభరణాలు అధికంగా ధరించకూడదని, చేతి గడియారం, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రావద్దని సూచించారు. అభ్యర్థులు ఒక రోజు ముందుగానే వెళ్లి పరీక్ష కేంద్రాన్ని చూసుకోవాలని, హాల్ టికెట్ నెంబర్ అదే పరీక్ష కేంద్రానికి సంబంధించిందే లేదో సరి చూసుకోవాలని అన్నారు. అభ్యర్థులను ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రాలకు అనుమతిస్తారని నిర్దేశించిన సమయం కంటే రెండు గంటల ముందు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్, బ్లాక్, బ్లూ పెన్ తప్పనిసరిగా ఉండాలని, ఆధార్ కార్డ్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని ఎస్పి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిసిఎస్ సి ఐ సర్వర్, మల్యాల ఎస్సై మిథున్ కుమార్, ఫింగర్ ప్రింట్ ఎస్సై రాజు, జె.ఎన్.టి.యు సిబ్బంది, ఐటి కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

